ఎస్ఐల బదిలీ

జగిత్యాల, జూలై 10: జిల్లాలో 18 మంది ఎస్ఐలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయికల్ ఎస్ఐగా టీ అశోక్ రాగా, ఇక్కడ పని చేసిన టీ అజయ్‌ని వీఆర్‌కు బదిలీ చేశారు. పెగడపల్లి ఎస్ఐ రామకృష్ణ సీసీఎస్ (జగిత్యాల)కు బదిలీ కాగా, సీహెచ్ రవికిరణ్ పెగడపల్లికి వచ్చారు. జగిత్యాల టౌన్ ఎస్ఐ-1గా ఇమ్రాన్ సయ్యద్ బదిలీపై రాగా, బీర్‌పూర్ ఎస్ఐ గౌతమ్‌పవార్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. మల్యాల ఎస్ఐ కుమారస్వామిని బీర్‌పూర్‌కు, గంగుల మహేశ్‌ను జగిత్యాల టౌన్-ఎస్ఐ-2గా, మహ్మద్ షరీఫ్‌ను వీఆర్‌కు, వై ఇంద్రకరణ్ రెడ్డిని ధర్మపురి ఎస్ఐ-2, సీహెచ్ సుధీర్ రావును మల్యాల ఎస్ఐ-2, పీ దత్తాద్రిని సారంగాపూర్‌కు, కే రాజును మెట్‌పల్లి ఎస్ఐ-2గా, నరేశ్ కుమార్ మల్యాల ఎస్ఐ-1, అబ్దుల్ రహీంను డీసీబీ జగిత్యాల జిల్లా కేంద్రానికి, పీ గీత జగిత్యాల డీసీఆర్‌బీకి, తిరుపతిని వీఆర్‌కు, మహ్మద్ ఆరీఫొద్దీన్‌ను పీసీఆర్ జగిత్యాలకు బదిలీ చేశారు.

దాడి చేసిన పలువురిపై కేసు

సారంగాపూర్, జూలై 10: మండలంలోని లచ్చక్కపేట గ్రామానికి చెందిన ఆకుల అమృత ఫిర్యాదు మేరకు బుధవారం దాడి చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల అమృతకు అదే గ్రామానికి చెందిన ఆకుల లింగయ్య, ఆకుల లక్ష్మితో భూమి గెట్ల విషయంలో ఏడాదిగా గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయాలను మనసులో పెట్టుకొని ఆకుల లింగయ్యతో పాటు అల్లుడు గుమ్మడి మహేశ్ మంగళవారం అమృత కొడుకు జనార్దన్‌ను పొలం వద్ద కొట్టారు. అలాగే, సాయంత్రం ఆకుల లక్ష్మి, గుమ్మడి సరితలు ఆకుల అమృత ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారు. అమృతతో పాటు కోడలు సుమలతపై దాడి చేశారు. ఎందుకు కొడుతున్నారని జనార్దన్ ప్రశ్నించగా గుమ్మడి మహేశ్, ఆకుల లింగయ్య దాడి చేయడంతో గాయాలయ్యాయి. అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నియామకం

జగిత్యాల రూరల్, జూలై 10: జగిత్యాల పట్టణానికి చెందిన తిరుపురం రాంచందర్‌ను బీసీ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించినట్లు బుధవారం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాంచందర్‌ను బీసీ సంఘం నాయకులు అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, సూర్యప్రకాశ్, బండపెల్లి మల్లీశ్వరి తదితరులు అభినందించారు.

మహాలక్ష్మి ఇష్టి హోమం

సారంగాపూర్, జూలై 10: మండలంలోని రేచపల్లి జగన్నాథ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మహాలక్ష్మి ఇష్టి హోమం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం సామూహిక కుంకుమార్చన, యాగశాలలో నిత్య హోమం, మహాలక్ష్మి ఇష్టి హోమం, తదితర పూజా కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో స్వామివారి రథోత్సవం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అర్చకుడు శ్రీనివాసా చార్యులు పేర్కొన్నారు. స్వామివారి రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ సందర్శన

కొడిమ్యాల, జూలై 10: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను బుధవారం ఎస్సీ ఆర్టీ అధికారి భరణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, క్రీడా మైదానం, వృత్తి విద్యా కోర్సులు, బోధన తీరు, తదితర విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూలై 10: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ ఎక్కువైంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు చేశారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT KORATLA
I.A.No. ( ) of 2023
In
O.S.NO. (100) OF 2015
Between:
Kyatham Linga reddy ...Plaintiff
AND
Dasari Bhumakka. (Died) and others
...Respondents/defendants
To,
Ette Padma W/o. Purushotham, Age: 52 years, Occupation: House hold, R/o. Kondapur(V) of Medipally Mandal, Jagtial Dist.
Vasam Manasa W/o. Kashiram, Age: 50 years, Occupation: House hold, R/o. Paidimadugu (V) of Koratla Mandal, Jagtial Dist.
..Proposed Respondents/defendants No. 11 and 12
WHEAR AS the plaintiff has instituted a suit against you for declaration of title and Perpetual Injunction & Rectification of Pahani Records, you are here to answer all material questions relating to the suit on the day 24-07-2024 at 10-30 am in the fore noon to answer the claim, take notice that in default of your appearance, the suit will be heard and determined in your absence.
// By the order of Court //
Sd/- M.V. Ramana murthy,
B.Sc., LL.b Advocate, Koratla

సమస్యల పరిష్కారానికి కృషి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల, మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాల సందర్శన

మెట్‌పల్లి రూరల్, జూలై 10: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల, మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యాబోధన ఏ విధంగా జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం మేడిపల్లిలోని సత్యసాగర్, పెద్దచెరువులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. సత్యసాగర్ చెరువు నుంచి వచ్చే కాలువకు సిమెంట్ లైనింగ్, పెద్దచెరువు కట్టపైకి చేరుకునేందుకు అవసరమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ పీసు తిరుపతి, ఇరిగేషన్ డీఈఈ అరుణ్ తదితరులున్నారు.

మెట్‌పల్లి రూరల్: మేడిపల్లి పెద్దచెరువును పరిశీలించి, మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

ఆనకట్ట పరిశీలన

కోరుట్ల, జూలై 10: కల్లూరు గ్రామ శివారులోని వాగుపై నిర్మించిన పురాతన ఆనకట్టను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు. గతేడాది భారీ వర్షాలకు ఆనకట్ట ధ్వంసమై మత్తడి దెబ్బతిన్నది. ఈ సారి నీరు వృథాగా పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఆనకట్ట వద్ద దెబ్బతిన్న మత్తడి, పాల చెరువు వరకు ఉన్న కల్వర్టు, సైడ్ వాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. మరమ్మతులకు ప్రతిపాదనలు అందించాలని సూచించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, నాయకులు సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, జగన్‌రావు, గంగాధర్, రాకేశ్, నిజామొద్దీన్, శైలజ, నీటి పారుదల శాఖ అధికారులు తిరుమల కుమార్, సిరాజ్, తదితరులున్నారు.

తాత్కాలిక రోడ్డును పునరుద్ధరించాలి

ఇబ్రహీంపట్నం, జూలై 10: రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఫకీర్ కొండాపూర్-యామాపూర్ గ్రామాల మధ్య తాత్కాలిక రోడ్డు తెగిపోవడంతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహం తగ్గిన వెంటనే తాత్కాలిక రోడ్డును పునరుద్ధరించాలన్నారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కొండాపూర్ శివారులోని గోదావరి నదిపై పుష్కరఘాట్‌ను సందర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నాయకులు గుంటి దేవయ్య, వినోద్, కార్యకర్తలు తదితరులున్నారు.

కోరుట్ల: తహసీల్ కార్యాలయ అధికారికి వినతి పత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు

ఆశ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలి

మెట్‌పల్లి రూరల్/కథలాపూర్/కోరుట్ల/మల్లాపూర్, జూలై 10: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆశ కార్యకర్తలు కోరారు. తెలంగాణ ఆశ కార్యకర్తల యూనియన్ పిలుపు మేరకు బుధవారం 'కోర్కెల దినం' పురస్కరించుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మండల, పట్టణంలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. కథలాపూర్ తహసీల్ కార్యాలయ ఆవరణలో ఆశ కార్యకర్తలు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సంఘం ప్రతినిధులు దివ్య, సుమలత, దేవక్క, రత్న, లలిత తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో తమ డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సంఘం ప్రతినిధులు పద్మ, విమల, నాగమణి, రాధిక, మమత తదితరులున్నారు. అలాగే, మల్లాపూర్ తహసీల్ కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ వీర్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఆశ కార్యకర్తలు, తదితరులున్నారు.

గణేశ్ భార్యకు బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

బీమా చెక్కు అందజేత

మెట్‌పల్లి, జూలై 10: ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్‌కొండాపూర్‌కు చెందిన అందె గణేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గాయత్రి బ్యాంక్‌లో ఖాతా ఉండగా బీమా సొమ్ము రూ. లక్ష మంజూరైంది. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా గణేశ్ భార్యకు చెక్కు అందజేశారు. బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ, గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారుకు గాయత్రి నిర్భయ సేవింగ్ పథకం కింద రూ. లక్ష ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన బ్యాంక్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కావ్య నందు, మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు దేవేందర్, లక్ష్మారెడ్డి, దశరథరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం పకడ్బందీగా నిర్వహించాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 10: వన మహోత్సవాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించి, ప్రజలను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ రఘువరన్ పేర్కొన్నారు. మండలంలోని వెల్లుల్ల, బండలింగాపూర్, మేడిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. వెల్లుల్లలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సూచించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఏపీవో తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

వెల్లుల్లలో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ రఘువరన్

గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పీవో

కార్యాలయానికి వేసిన తాళం తీయిస్తున్న డీఎల్‌పీవో కనకదుర్గ

కొడిమ్యాల. జూలై 10: రామ్‌సాగర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ మంగళవారం కార్యాలయానికి తాళం వేశాడు. కాగా, బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డీఎల్‌పీవో కనకదుర్గ సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్, మాజీ సర్పంచ్ నీలగిరి మాధవి భర్త నీలగిరి గంగారావు దగ్గర వాగ్మూలం రికార్డు చేశారు. బిల్లుల విషయమై ప్రభుత్వానికి రిపోర్టు పంపామని, వచ్చిన వెంటనే ఇస్తామని చెప్పారు. కార్యాలయానికి తాళం తీయించారు. కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీవో వాసవి, పీఆర్ ఏఈ చంద్రశేఖర్, కార్యదర్శి అరవింద్ నాయక్, తదితరులున్నారు.

జగన్నాథ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

అర్చకుడికి విరాళం అందజేస్తున్న డాక్టర్ శైలెందర్ రెడ్డి

సారంగాపూర్, జూలై 10: రేచపల్లి గ్రామంలోని జగన్నాథ స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన దంత వైద్యుడు ఎడమల శైలెందర్ రెడ్డి-లీనారెడ్డి దంపతులు బుధవారం రూ. లక్ష ఆలయ అర్చకుడు శ్రీనివాసా చార్యులకు అందజేశారు. శైలెందర్ రెడ్డి దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడమల జయ-లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు బేర మహేశ్, యాసాల మల్లికార్జున్, సంజీవ్, కందుకూరి తిరుపతి, జగదీశ్, అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాల రూరల్, జూలై 10: జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామానికి చెందిన పడిగెల జనార్దన్‌రెడ్డి తల్లి ఆగవ్వ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బుధవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. అలాగే, అర్బన్ మండలం గోపాల్‌రావుపేట్ గ్రామానికి చెందిన పురెల్ల భీమయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట నాయకులు పడిగెల గంగారెడ్డి, ఎర్ర నర్సయ్య, నారాయణ, లైశెట్టి నారాయణ, తదితరులున్నారు.

పంచాయతీ కార్యాలయాలు సందర్శించిన డీఆర్డీవో

జగిత్యాల రూరల్, జూలై 10: ఇందిరా మహిళా శక్తి మీసేవ కేంద్రాల ఏర్పాటుకు జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలోని ధర్మారం, మోతే, హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను బుధవారం డీఆర్డీవో సంపత్ రావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేస్తూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలో మహిళా సంఘాల సభ్యుల ద్వారా 22 మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం హస్నాబాద్, మోతే గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రమాదేవి, ఏపీఎం గంగాధర్, ఏపీవో గంగలక్ష్మణ్, కార్యదర్శులు ప్రమోద్, కృష్ణ, చైతన్య, రంజిత్, సీసీలు, వీవోఏలు, వీవో అధ్యక్షులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో పంటలు సాగు చేయాలి

మల్లాపూర్, జూలై 10: రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి సూచించారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బుధవారం భీమారం రవి, బద్ధం రాజేశ్ వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయగా, ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తే పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు కూలీల సమస్య ఉండదన్నారు. పంటల సాగులో సమస్యలుంటే వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ లావణ్య, ఏఈవో శ్రీహరి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నూతన విద్యా విధానంపై శిక్షణ

జగిత్యాల రూరల్, జూలై 10: జగిత్యాల ప్రాజెక్ట్ స్థాయిలో జాతీయ నూతన విద్యా విధానంపై బుధవారం సీడీపీవో ఎం వీరలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పవన్, ఎంటీవో, నోడల్ అధికారి పవిత్ర, స్వరూపరాణి, భాగ్యలక్ష్మి, పోషన్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మధు, ప్రాజెక్ట్ సూపర్ వైజర్లు జానకీ, లావణ్య, కవిత, లావణ్య, రాధ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి

కోరుట్ల, జూలై 10: వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ.. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం డివిజన్ స్థాయి వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, పంటల రకాలు, బీడు భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు దశరథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మురళి, ఏడీఏ లావణ్య, ఏవోలు సాజిద్ అలీ, దీపిక, నాగమణి, లావణ్య, ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ పదవీకి తీవ్ర పోటీ

పెగడపల్లి, జూలై 10: కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తుండడంతో పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీకి తీవ్ర పోటీ నెలకొంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బీసీ జనరల్‌కు రిజర్వు కావడంతో మండలంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటికే ధర్మారం మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం కావడంతో, త్వరలోనే పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఖరారు చేస్తారనే ప్రచారం జరుగుతుండడంతో నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. పలువురు మండల నేతలు తమ అనుచర వర్గంతో వెళ్లి విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి చైర్మన్ పదవీ తమకే ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం.

అవార్డు గ్రహీతకు సత్కారం

రాయికల్, జూలై 10: యూత్ డెవలప్‌మెంట్, సామజిక సేవా రంగంలో మహానంది జాతీయ అవార్డు పొందిన గనవేని మల్లేశ్ యాదవ్‌ని బుధవారం బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు వేణు, గ్రామాధ్యక్షుడు వెల్మల ప్రతాప్ రెడ్డి, నాయకులు నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, రొట్టె శ్రీనివాస్, రఘునాథ్, రాజేందర్, కనకయ్య, లస్మయ్య, రాజారెడ్డి, సోమయ్, అరవింద్ పాల్గొన్నారు.

అద్దె బస్సు డ్రైవర్లకు ప్రాధాన్యమివ్వాలి

కోరుట్ల, జూలై 10: ఆర్టీసీ ఉద్యోగాల భర్తీలో తమకు ప్రాధాన్యమివ్వాలని అద్దె బస్సు డ్రైవర్ల సంఘం నాయకులు కోరారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం వారు తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఆర్టీసీలో అద్దె బస్సు డ్రైవర్లుగా గత 15 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో నిబద్ధతతో పని చేసిన అద్దె బస్సు డ్రైవర్ల సేవలను గుర్తించి ఆర్టీసీ సంస్థలో తమకు ఉద్యోగావకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గంగారం, రణదీర్, ఖయ్యూం, శ్రీకాంత్, రమేష్, మధు, రాజేందర్, రహీమ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొడిమ్యాల, జూలై 10: మండలంలోని పూడూర్ బ్రిడ్జి సమీపంలో బుధవారం సాయంత్రం గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ అర్జ రాజు తెలిపారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.

రేపు తెలంగాణ బోనాల పండుగ

జగిత్యాల, జూలై 10: జిల్లా కేంద్రంలో ఈనెల 12న మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేశ్ కుమార్, నాట్యరత్న మేదిని భుజంగ రావు తెలిపారు. బుధవారం విద్యానగర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బోనాల పండుగకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేశ్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకునేందుకే బోనాల పండుగ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనగంటి అశోక్ రావు, శివనార్తి చిరంజీవి, అయిల్నేని వెంకట్రావు, మేదిని లలిత కళాక్షేత్రం సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల నిరసన

పెగడపల్లి, జూలై 10: తమ డిమాండ్లు నెరవేర్చాలని మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఫ్రెషర్స్ డే హంగామా

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 10: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బుధవారం ఆరంభ్-2024 పేరిట ఫ్రెషర్స్ డే నిర్వహించారు. పాఠశాలలో నర్సరీ నుంచి 2వ తరగతి వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మానికరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, జూలై 10: పట్టణ వినాయక మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మార్గం నరేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వోలెపు రాజేశ్, ఉపాధ్యక్షుడిగా కంది రాజేందర్, కోశాధికారిగా భగవాన్ మార్గం, కార్యదర్శిగా ముత్యాల ప్రవీణ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు.

వాహనాల తనిఖీ

జగిత్యాల, జూలై 10: జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఉదయం జగిత్యాల కొత్త బస్టాండ్‌లో టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని, వాహనదారులపై కేసు నమోదు చేశారు. సుమారు 25 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వాహనాల పత్రాలు వెంట ఉంచుకోవాలని, నంబర్ ప్లేట్ లేకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలు

జగిత్యాల, జూలై 10: జిల్లా కేంద్రంలోని రవీంద్ర ప్లేస్కూల్‌లో ఆషాడ మాసం పురస్కరించుకొని బుధవారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు రజిత, నిహారిక, మౌనిక, అజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల పరికరాలు చోరీ

కథలాపూర్, జూలై 10: మండలంలోని భూషణరావుపేట శివారులో మూడు ట్